ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
మంగళవారం 7 జూలై 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# తిరుగు ప్రయాణం.. తీరని విషాదం

### కొండగట్టు నుంచి వస్తూ యువకుడి మృత్యువాత



**కొడిమ్యాల, జూన్ 06,(ప్రజాజ్యోతి):**కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దర్శనం ముగించుకుని స్వగ్రామానికి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన కొడిమ్యాల మండలం అప్పారావుపేట ఆర్అండ్‌బీ బ్రిడ్జి సమీపంలో జరిగింది. ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం బావుసాయిపేటకు చెందిన పోకల మధుకర్ (30) తన స్నేహితుడు యశోద అనిల్‌తో కలిసి టీవీఎస్ జూపిటర్‌పై వస్తుండగా వెనుక నుంచి అతివేగంగా వచ్చిన టవేరా వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మధుకర్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి పోకల భూమయ్య ఫిర్యాదు మేరకు టవేరా డ్రైవర్ జీకూరు తిరుపతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**– ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన డిఆర్ఓ**

**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 06 ప్రజా జ్యోతి;** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు .శ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామానికి చెందిన ఏ లక్ష్మిత ం గ్రామ నందు ఖాళీగా ఉన్న అంగన్వాడి ఆయా పోస్ట్ తమకు ఇం ్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు ధర్మారం

## చేపల ఉత్పత్తి పెరుగుదలతో మత్స్యకారులకు ఆదాయం

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వ అధికారులతో భేటీ
- బోయినపల్లి మండలం నర్సింగాపూర్ లో పర్యటించిన ప్రతినిధులు



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూలై -06 (ప్రజాజ్యోతి) ప్రభుత్వ పథకాలతో చేపల ఉత్పత్తి పెరుగుదలతో మత్స్యకారులకు ఆదాయం వృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రపంచ బ్యాంక్ బృందం, కేంద్ర ప్రభుత్వ అధికారులు, జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు చైర్మన్ కమిటీ .. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం కలిశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ .. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతో

## కన్నెపల్లి పంపులు వెంటనే ప్రారంభించాలి

-: మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

..ప్రభుత్వం స్పందించకపోతే లక్ష మంది రైతులతో ముట్టడి చేస్తామని హెచ్చరిక



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



కరీంనగర్ బ్యూరో,జూలై 6 (ప్రజాజ్యోతి ) మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ నగరంలోని మంచిర్యాల చౌరస్తాలో సోమవారం కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్తగా, మాజీ ఉప

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి: జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి

– ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన డిఆర్ఓ



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 06 ప్రజా జ్యోతి;** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. శ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామానికి చెందిన ఏ లక్ష్మి తమ గ్రామ నందు ఖాళీగా ఉన్న అంగన్వాడి ఆయా పోస్ట్ తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సోసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి చెందిన మహంకాళి వీరమ్మ, గొట్టె లింగమ్మ సర్వేనెంబర్ 294 నందు ప్రభుత్వం తరఫున ఉమ్మడిగా బోర్వెల్ ఏర్పాటు చేయుట గురించి దరఖాస్తు చేసుకోగా ఈడీఎస్సీ కార్పొరేషన్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. మంథని పట్టణం రాఘవ ఊర్ల నగర్ కు చెందిన భీమనపల్లి సురేందర్ తన కుమార్తెకు ఏదైనా బిసి గురుకుల పాఠశాలలో 8వ తరగతి నందు సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా గురుకుల పాఠశాల సొసైటీ అధికారుల కొరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ , సంబంధిత జిల్లా అధికారులు, కలెక్టరేట్ డి. విభాగ పర్యవేక్షకులు ఈశ్వర ప్రసాద్, పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 6 ప్రజా జ్యోతి;** తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న బి. ఎం. ఆర్ కరాటే అండ్ కిక్ బాక్సింగ్ అకాడమీలో ఈ ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు హాజరై నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. జిల్లాలో కిక్ బాక్సింగ్ క్రీడాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను వెలికితీసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. ఏకగ్రీవ ఓంగా ఎన్నికైన నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా ఎం. రాజేశం, ప్రధాన కార్యదర్శిగా కర్ర వెంకటేష్, కోశాధికారిగా ఐ. రాము, ఉపాధ్యక్షుడిగా జి. నారాయణ, సంయుక్త కార్యదర్శిగా పి. చందర్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా రామ్ చరణ్, లక్ష్మణ్, సూర్యనారాయణ, నర్సింగ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో కిక్ బాక్సింగ్ క్రీడాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామని తెలిపారు. యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ జిల్లా స్థాయిలో మరిన్ని పోటీలు, శిక్షణా శిబిరాలు నిర్వహించి ప్రతిభకు తగిన అవకాశాలు కల్పించేందుకు కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. అనంతరం బి. ఎం. ఆర్ కరాటే అండ్ కిక్ బాక్సింగ్ అకాడమీ వ్యవస్థాపకుడు బండారి సంతోష్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో జిల్లాలో కిక్ బాక్సింగ్ క్రీడ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలంటూ ఎస్ఎఫ్ఐ కలెక్టరేట్ ముట్టడి

**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 6 ప్రజా జ్యోతి;** రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల విలీన ప్రతిపాదనలను ఉపసంహరించుకుని వాటి బలోపేతానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు రెండు జతల యూనిఫార్ములు, పాఠ్యపుస్తకాలు సకాలంలో అందించడంతో పాటు మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలని కోరారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, ఎంఈఓ, డీఈఓ, లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, విద్యాహక్కు చట్టం ప్రకారం 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. శిథిలావస్థలో ఉన్న, అద్దె భవనాల్లో కొనసాగుతున్న పాఠశాలలు, గురుకులాలు, జూనియర్ కళాశాలలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తాండ్ర గౌతమ్ సాహూ, తాళ్లపల్లి రాజు, రాజ్‌కుమార్, నరేష్, అభిలాష్, రాహుల్, వినయ్, నితిన్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.




## రామయ్యపల్లిలో లంపీ స్కిన్ వ్యాధి నివారణ టీకాలు



**ధర్మారం,జూలై6(ప్రజాజ్యోతి):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం రామయ్యపల్లి గ్రామంలో సోమవారం లంపీ స్కిన్ వ్యాధి నివారణ ఉచిత టీకాల కార్యక్రమాన్ని సర్పంచ్ మూల మంగ మల్లేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డా. అనిల్ కుమార్ మాట్లాడుతూ రైతులు తమ పాడి ఆవులకు తప్పనిసరిగా ఉచిత లంపీ స్కిన్ వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ టీకాల ద్వారా పశువులను ప్రమాదకర వైరస్ బారిన పడకుండా రక్షించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు కొమ్మ మధుకర్,మండల పశువైద్య సిబ్బంది పి. రాజేందర్, జి. రామ్‌కిరణ్, గోపాలమిత్రలు వెంకటేశం, మల్లేశం పాల్గొని రైతులకు టీకాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని అధికారులు కోరారు.

## ధర్మారం పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సర్పంచ్



**కొనరావుపేట:జూలై.6(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గ్రామ సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ,విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యంగా ఉండాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం అందించాలని సంబంధిత ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి చదువులు, ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు విద్యలో రాణించాలని సర్పంచ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వంట సిబ్బంది, వార్డు సభ్యులు కీసరి కావేరి, నీరటి పరశరాములు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలపై విద్యార్థులకు అవగాహన

**కొడిమ్యాల, జూన్ 06,(ప్రజాజ్యోతి):**మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బాల్యవివాహ నిరోధక చట్టంపై ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు బాల్యవివాహాలకు దూరంగా ఉండి విద్యపై దృష్టి సారించాలని సూచించారు. చైల్డ్ వెల్ఫేర్ శాఖ 'సఖి' కార్యక్రమ నిర్వాహకురాలు ఎ. శారద సోషల్ మీడియా దుష్పరిణామాలపై వివరించగా, డీహెచ్ఈడబ్ల్యూ ప్రతినిధి స్వప్న బాల్యవివాహాలు, లింగ నిర్ధారణ పరీక్షల నిషేధంపై అవగాహన కల్పించారు. కే. గౌతమి మాదకద్రవ్యాల నిర్మూలనపై మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. భాస్కర్, అధ్యాపకులు, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వికాస్ రావు





**కోనరావుపేట,జూలై.6(ప్రజాజ్యోతి)**కొనరావు పేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన దొబ్బల దాసు,ఇటీవలే గల్ఫ్ లో మృతి చెందగా వారి కుటుంబాన్ని భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చేన్నమనేని వికాస్ రావు,పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి,బాధిత కుటుంబం యొక్క ఇంటి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మృతునికి తల్లి రత్నమ్మ భార్య లక్ష్మి, కూతురు కీర్తన , కొడుకు ప్రసన్న కుమార్ లు ఉండగా కూతురు కీర్తన కు తల నరాల సంబంధిత ఆరోగ్య సమస్యలు ఉండగా వికాస్ రావు ప్రతిమ హాస్పిటల్ లో కీర్తన కు ఉచిత చికిత్స మరియు మందులు అందిస్తామని భరోసా ఇచ్చారు. అయన వెంట కోనరావు పేట బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల్ కర్ బాలాజీ ,బీజేపీ సీనియర్ నాయకులు అంభోజ లక్ష్మీనారాయణ, సొమిశెట్టి నాగరాజు , పల్లి ప్రణయ్ , చిలివేరి కిషన్ , సంజీవ్ , దేవయ్య , లింగయ్య , రాజయ్య , ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జీ జీవితం స్ఫూర్తిదాయకం

### బిజెపి మాజీ మండల అధ్యక్షుడు దేశెట్టి శ్రీనివాస్



**ఇల్లంతకుంట జూలై 6(ప్రజజ్యోతి)** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ స్ఫూర్తిదాయకమని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట బిజెపి పార్టీ మండల మాజీ అధ్యక్షుడు దేశెట్టి శ్రీనివాస్ అన్నారు . సోమవారం రోజున ఇల్లంతకుంట మండలం పార్టీ కార్యాలయంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశెట్టి శ్రీనివాస్ ఆయన చిత్రవ టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సంద˘ర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అఖండ భారతం కోసం:”ఒకే దేశంలో రెండు జెండాలు, ఇద్దరు ప్రధాన మంత్రులు ఉండకూడదన్నది శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలంగా నమ్మిన సిద్ధాంతం. దేశ సమగ్రత కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకం” అని పేర్కొఓన్నారు. ముఖర్జీ కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా, అసాధారణమైన విద్యావేత్తగా, జాతీయవాదిగా దేశానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. నేటి తరం యువత శ్యాంప్రసాద్ ముఖర్జీ త్యాగాలను, దేశం పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను గుర్తుచేసుకోవాలని, ఆయన చూపిన బాటలో పయనించి దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# లేని భూమికి పట్టా ఎలా చేస్తారు..?

### -ఎలిగేడులో 18 గుంటల అక్రమ రిజిస్ట్రేషన్
### -సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి




**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 6 ప్రజా జ్యోతి;** ఎలిగేడు మండలంలోని ఎలిగేడు గ్రామ శివారులో సర్వే నంబర్ 226లో మిగులు భూమి లేనప్పటికీ, 18 గుంటల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసి పట్టాదారు పాస్‌బుక్‌లో నమోదు చేయడం ద్వారా ప్రభుత్వానికి నష్టం కలిగించారని రైతులు ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన అధికారులు, సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. రైతుల కథనం ప్రకారం, సర్వే నంబర్ 226లో మొత్తం 11 ఎకరాల 20 గుంటల భూమి ఉండగా, అందులో 2 ఎకరాల 10 గుంటలను ఎస్సారెస్పీ కాలువ, ఆర్‌అండ్‌బీ రహదారి కోసం ప్రభుత్వం గతంలోనే స్వాధీనం చేసుకుంది. మిగిలిన 9 ఎకరాల 10 గుంటలు సింగిరెడ్డి కుటుంబం ఆధీనంలో ఉన్నాయని, అదనపు లేదా మిగులు భూమి ఏదీ లేదని తెలిపారు. అయితే, 2012లో మోకా మీద భూమి లేకున్నా 18 గుంటల భూమిని మూసాల యుగంధర్ రెడ్డి పేరిట రిజిస్ట్రేషన్ చేయగా, అనంతరం 2015లో అదే భూమిని ముంజంపల్లి లింగమూర్తి పేరిట తిరిగి రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. అనంతరం ఆ భూమిని పట్టాదారు పాస్‌బుక్‌లో కూడా నమోదు చేశారని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన వివరాలు, అలాగే తహసీల్దార్ సమర్పించిన నివేదికలో సర్వే నంబర్ 226లో ఎలాంటి మిగులు భూమి లేదని స్పష్టంగా పేర్కొన్నారని చెప్పారు. ఆ ఆధారాలతో 2025 మే 13న జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశాం. దింతో ఆ 18 గుంటల నమోదును రికార్డ్స్ నుంచి తొలగించారని తెలిపారు. అయితే, అనంతరం ల్యాండ్ సర్వే అధికారుల నివేదిక ఆధారంగా అదే నమోదును మళ్లీ పునరుద్ధరించడం జరిగిందని ఆరోపించారు. దీనిపై పలుమార్లు జిల్లా కలెక్టర్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, రాష్ట్రపతి, గవర్నర్, ముఖ్యమంత్రి తదితరులకు ఫిర్యాదులు చేశామన్నారు. దింతో ఇటీవల జిల్లా రెవెన్యూ, సర్వే, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారని, విజిలెన్స్ ఆదేశాల మేరకు మరోసారి సర్వే కూడా జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ, లేని భూమిని రికార్డుల్లో నమోదు చేయడం ద్వారా ప్రభుత్వానికి నష్టం కలిగించేలా వ్యవహరించిన వ్యక్తులు, వారికి సహకరించిన అధికారులపై నిష్పాక్షిక విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే సర్వే నంబర్ 226లోని 18 గుంటల అక్రమ నమోదును శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సింగిరెడ్డి రామచంద్రారెడ్డి, కోటిచింతల మురళీధర్ రావు, తాటికొండ అనిల్, భీం సేన్ గౌడి సేలా పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను వేధిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### – జిల్లా కలెక్టర్‌కు బెస్ట్ అవేలేబుల్ స్కూల్స్ పేరెంట్స్ కమిటీ వినతి

**కరీంనగర్ టౌన్ జులై 6( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా జమ్మికుంటలోని న్యూమిలీనియం స్కూల్ డే అండ్ రెసిడెన్షియల్, విద్యోదయ స్కూల్ డే అండ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్న యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ బెస్ట్ అవేలేబుల్ స్కూల్స్ పేరెంట్స్ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కమిటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు అజయ్ సముద్రాల నేతృత్వంలో సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం పేద దళిత, గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రైవేట్ పాఠశాలల్లో బెస్ట్ అవేలేబుల్ స్కూల్స్ పథకాన్ని ప్రవేశపెట్టి తోడ్పాటునందిస్తుంటే, సదరు పాఠశాలల యాజమాన్యాలు మాత్రం నిబంధనలను తుంగలో తొక్కుతున్నాయని ఆరోపించారు. గత రెండేళ్లుగా విద్యార్థులకు అందించాల్సిన దుస్తులు, నోట్ పుస్తకాలు, ఇతర సామాగ్రిని యాజమాన్యాలు ఇవ్వడం లేదన్నారు. పైగా ఉచిత విద్యనభ్యసించే విద్యార్థుల నుండి ట్యూషన్ ఫీజులు, హాస్టల్ ఫీజులు, దోబీ ఫీజుల పేరిట



అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ?ఫీజులు చెల్లించలేదనే నెపంతో తోటి విద్యార్థుల ముందే ఎస్సీ, ఎస్టీ పిల్లలను అవహేళన చేస్తూ మానసిక క్షోభకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలకు రావద్దని, భోజనం పెట్టబోమని బెదిరిస్తూ బలవంతంగా టీసీలు తీసుకోవాలని ఒత్తిడి తెస్తున్నట్లు పేర్కొన్నారు. దీనివల్ల పేద విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురై చదువు మానేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. కలెక్టర్ స్పందించి విద్యార్థులను వేధింపులకు గురిచేస్తున్న ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుని, పాఠశాలల గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు టి. రమేష్, ఆర్. సాగర్, బై రోకస్, జె. మేదవ్, పాల్గొన్నారు.

## గౌరెడ్డిపేటలో వికలాంగురాలికి టార్పాలిన్ అందజేత

**పెద్దపల్లి ప్రతినిధి జూలై 6 ప్రజా జ్యోతి;** లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి రంగనాయక (డిస్ట్రిక్ట్ 320+) ఆధ్వర్యంలో లయన్ గుర్రాల రమేష్ పుట్టినరోజు సందర్భంగా పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట గ్రామానికి చెందిన నిరుపేద వికలాంగురాలు మానుపటి మల్లమ్మకు గుడిసెపై కప్పుకునేందుకు టార్పాలిన్ అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లింగాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, సమాజంలోని నిరుపేదలకు, అవసరమైన వారికి సేవలందించడం లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ తాళ్ల మురళీకృష్ణ, ఇమ్మీడియట్ పాస్ట్ ప్రెసిడెంట్ హనుమాండ్ల శ్రీనివాస్




రెడ్డి, రూరల్ సర్వీసెస్ ప్రోగ్రామ్ డీసీ కొమ్ము కరుణాకర్, నల్ల మధుకర్ రెడ్డి, బండి సంపత్, గుర్రాల వీరేశం, గడ్డం సతీష్ పాల్గొన్నారు

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



కరీంనగర్ బ్యూరో,జూలై 6 (ప్రజాజ్యోతి ) మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ నగరంలోని మంచిర్యాల చౌరస్తాలో సోమవారం కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగాహాజరయ్యారు. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్తగా, మాజీ ఉప ప్రధానిగా, కేంద్రంలో పలు కీలక శాఖలకు మంత్రిగా దేశాభివృద్ధికి విశేష సేవలు అందించారని అన్నారు. ముఖ్యంగా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. 1971 ఇండో--పాక్ యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ దేశ విజయానికి కీలక పాత్ర పోషించారని, దళితులు, వెనుకబడిన వర్గాల సంక్షేమానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో .కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మున్సిపల్ కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్,ఉప్పుల అంజన్ ప్రసాద్, వెన్న రాజమల్లయ్య, సురేందర్ రెడ్డి, వంగల విద్యాసాగర్, కళ్లపల్లి బాలరాజు, వెన్నం రజిత రెడ్డి, ఫహద్, కంకణాల అనిల్ కుమార్, మనోజ్, మాదాసు శ్రీనివాస్, జీడి రమేష్, ఇమ్రాన్, జూపాక సుదర్శన్, వీర దేవేందర్, ఇమ్రాన్ ఘని, సుంకరి గణపతి, సరిల్లా రతన్ రాజు, సత్తినేని శ్రీకాంత్, కిరణ్ రెడ్డి, షబానా, మహమ్మద్ అనీఫ్, ఇమామ్, మాలోతు మహాలక్ష్మి, బషీరుద్దీన్, పాషా, శిల్ప, పెంట శేఖర్, కర్రె శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనరావుపేట మండల అభివృద్ధికి కోటి ఇరువై మూడు లక్షల నిధులు మంజూరు

### – ప్రభుత్వ విప్ కు కృతజ్ఞతలు తెలిసిన మండల అధ్యక్షుడు మానుకసత్యం

**కోనరావుపేట, జులై .6(ప్రజా జ్యోతి)** పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు అనే సామెతను కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షుడు మానుక సత్యం, అన్నారు. ప్రజా పాలనలోనే మండలంలోని పలు గ్రామాల అభివృద్ధి పనుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం కోటి 23 లక్షలను మంజూరు చేసిందని అందులో భాగంగానే, కోనరావుపేట 17 లక్షలు,మర్తనపేట 15 లక్షలు,నాగరం 30 లక్షలు,బావుసాయిపేట 13 లక్షల యాభై వేలు,మామిడిపల్లి 5 లక్షలు,వెంకట్రావుపేట 30 లక్షలు,మరిమడ్ల 11 లక్షలు,మల్కాపేట లక్ష యాభై రూపాయల నిధులు మంజూరు అయ్యాయని సత్యం పేర్కొన్నారు. మంజూరైన నిధులకు సంబంధించిన ప్రొసిడింగ్ కాపీలను ఆయా గ్రామాల సర్పంచులకు ప్రజాప్రతినిధులకు అంద జేశామని అన్నారు. భారీగా నిధుల మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,కు మండల అధ్యక్షులు మానుక సత్యం, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# పాముకాటుతో వేములవాడ కౌన్సిలర్ తండ్రి అకాల మృతి

-బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

-ఏరియా ఆసుపత్రిలో రాజయ్య మృతదేహానికి నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు



**వేములవాడ,జులై,6:ప్రజాజ్యోతి.** పాముకాటుకు గురై కౌన్సిలర్ తండ్రి మృతి చెందిన సంఘటన వేములవాడ పట్టణంలో సోమవారం తీవ్ర విషాదాన్ని నింపింది. మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు కౌన్సిలర్ ఏల్ల శ్రీనివాస్ తండ్రి రాజయ్య అకస్మాత్తుగా పాముకాటుకు గురై ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వెంటనే ఆయన వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు కొక్కుల బాలకృష్ణ, కొండ రాజశేఖర్, మైలారం శ్రీనివాస్, నాయకులు సిరిగిరి శ్రీకాంత్, గుడిసె కరుణాకర్‌లతో కలిసి వేములవాడ ఏరియా ఆసుపత్రికి చేరుకున్నారు. ఆసుపత్రిలో రాజయ్య పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న కౌన్సిలర్ శ్రీనివాస్, ఆయన కుటుంబ సభ్యులను మున్సిపల్ చైర్మన్ తో పాటు ప్రజాప్రతినిధులు ఓదార్చారు. వారికి ధైర్యం చెబుతూ తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. కౌన్సిలర్ ఎల శ్రీనివాస్ కుటుంబానికి పితృవియోగం కలగడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాజయ్య మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కష్టకాలంలో శ్రీనివాస్ కుటుంబానికి తామంతా అండగా ఉంటామని, పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు ఎల్లప్పుడూ తోడుగా నిలుస్తారని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించిన ఎంఈఓ ప్రభాకర్



**ధర్మారం జూలై6(ప్రజా జ్యోతి):** ధర్మారం మండలం కటికనపల్లి ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక (ప్రీ–ప్రైమరీ) తరగతులను మండల విద్యాధికారి పి.ప్రభాకర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పెద్ది వెంటేశ్వర్లు,గ్రామ సర్పంచ్ చేపూరి లచ్చయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గ్రామంలోని చిన్నారులు ప్రీ–ప్రైమరీ విద్యను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల విద్యాధికారి పి.ప్రభాకర్ మాట్లాడుతూ చిన్న వయసులోనే విద్యాభ్యాసానికి పునాది వేయడం ద్వారా విద్యార్థుల భవిష్యత్ బలపడుతుందని పేర్కొన్నారు. అలాగే గ్రామంలో ప్రీ–ప్రైమరీ విద్యను అన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడంలో, ఆంగ్ల మాధ్యమ బోధనతో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు ఎన్. మోతిలాల్ నాయక్‌తో పాటు ఉపాధ్యాయ బృందాన్ని మండల విద్యాధికారి అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు తాళ్లపెల్లి హేమలత, ఉపాధ్యాయులు ప్రభాకరరెడ్డి,వెంకటరమణ రెడ్డి,విశాఖ వాలంటీర్ బి. సంధ్య,సీఆర్పీ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ధాన్యం అక్రమ దారి మళ్లింపు కేసు.. నిందితుడిపై పీడీ యాక్ట్



**సుల్తానాబాద్ జూలై 6( ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి రైస్ మిల్లుల నిర్వాహకుడు బండారి మారుతిపై ప్రభుత్వ సీఎంఆర్ బియ్యం అక్రమ దారి మళ్లింపు కేసులో రామగుండం పోలీస్ కమిషనరేట్ పీడీ యాక్ట్ అమలు చేసింది. 2023--24 రబీ, ఖరీఫ్ సీజన్లలో ప్రభుత్వానికి అప్పగించాల్సిన 7,624.867 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని అక్రమంగా విక్రయించి రూ.27 కోట్లకు పైగా ప్రభుత్వానికి నష్టం కలిగించినట్లు దర్యాప్తులో తేలింది. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వుల మేరకు సుల్తానాబాద్ సీఐ పి. రంజిత్‌రావు, ఎస్సై చంద్రకుమార్ కరీంనగర్ జిల్లా జైలులో నిందితుడికి పీడీ ఉత్తర్వులు అందజేసి అనంతరం చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా దారి మళ్లించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, ప్రజల ఆహార భద్రతకు భంగం కలిగించే వారిపై పీడీ యాక్ట్‌తో పాటు కఠిన చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. అలాగే ప్రభుత్వ ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా, విక్రయం లేదా అక్రమాలకు సహకరించే వారిపైనా సమానంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# చేపల ఉత్పత్తి పెరుగుదలతో మత్స్యకారులకు ఆదాయం

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వ అధికారులతో భేటీ
- బోయినపల్లి మండలం నర్సింగాపూర్ లో పర్యటించిన ప్రతినిధులు



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూలై -06 (ప్రజాజ్యోతి) ప్రభుత్వ పథకాలతో చేపల ఉత్పత్తి పెరుగుదలతో మత్స్యకారులకు ఆదాయం వృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రపంచ బ్యాంక్ బృందం, కేంద్ర ప్రభుత్వ అధికారులు, జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు చైర్మన్ కమిటీ.. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం కలిశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతో మత్స్యకారుల ఆర్థిక వృద్ధికి దోహద పడుతుందని తెలిపారు. దీంతో చేపల ఉత్పత్తి పెరుగుతుందని మత్స్యకారుల సంక్షేమ, అభివృద్ధి కొనసాగుతుందని తెలిపారు. సహకార సంఘాలకు ఆర్థిక సహాయం అంశాలను కమిటీ సభ్యులకు వివరించారు.

**క్షేత్రస్థాయిలో పరిశీలించి..**

బోయినపల్లి మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని బృందం సందర్శించింది. ఉత్పత్తి వివరాలు, ఆదాయం, నిర్వహణ పై అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో వరల్డ్ బ్యాంక్ బృందం కమిటీ సభ్యులు జూలియన్ మిలియన్, అనుజా శుక్లా, ఆర్పీ సిలార్డ్, ఇంతిసార్ ఎ. సిద్ధిఖీ, దీపా సుమన్, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి వేడుకలు

**-:నివాళులర్పించిన నగర మేయర్ కోలగాని శ్రీనివాస్**

కరీంనగర్కార్పొరేషన్,జూలై 06(ప్రజా జ్యోతి ):- భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్త, దేశ సమైక్యతకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి వేడుకలు కరీంనగర్లో ఘనంగా జరిగాయి. తీగలగుట్టపల్లిలోని మేయర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నగర మేయర్ కోలగాని శ్రీనివాస్ పాల్గొని, ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ కోలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశ సమైక్యత, జాతీయత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం చేసిన త్యాగాలు, సేవలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. కాశ్మీర్ సంపూర్ణ విలీనానికి, దేశ సమగ్రతకు ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. “దేశం ఒక్కటే, రాజ్యాంగం ఒక్కటే, జెండా ఒక్కటే” అనే భావజాలాన్ని బలంగా చాటిచెప్పిన మహనీయుడిగా ముఖర్జీని దేశ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని తెలిపారు. ఆశయాల సాధనలో కేంద్ర ప్రభుత్వం: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం డాక్టర్



శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా దేశ సమైక్యతను మరింత బలోపేతం చేస్తూ అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని మేయర్ గుర్తుచేశారు. యువత ఇటువంటి మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు, కార్యకర్తలు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జీవిత విశేషాలను, దేశానికి ఆయన చేసిన విశిష్ట సేవలను స్మరించుకుంటూ అంజలి ఘటించారు. ఈ వేడుకల్లో నార్త్ జోన్ అధ్యక్షులు పాదం శివరాజ్, గాండ్ల నరేష్, శివ, రాహుల్, కిరణ్, పార్టీ ముఖ్య నాయకులు, బీజేపీ శ్రేణులు తదితరులు పాల్గొని ముఖర్జీకి ఘన నివాళులు అర్పించారు.

# జర్నలిస్టులు అందరం కలిసి ఉందాం

- ప్రభుత్వనిధులతోనిర్మించినప్రెస్క్లబ్,జర్నలిస్టులందరిహక్కు
- అన్నిజర్నలిస్టుసంఘాలకుసమాన అవకాశాలుకల్పించాలి
- కలెక్టర్కు టీయూడబ్ల్యూజే (హెచ్-143) వినతి



రాజన్న సిరిసిల్లప్రతినిధి,జూలై,6: ప్రజాజ్యోతి. ప్రభుత్వ స్థలం లో ప్రభుత్వ నిధులతో నిర్మించిన వేములవాడ ప్రెస్ క్లబ్ భవనాన్ని అన్ని జర్నలిస్టు సంఘాల సభ్యులు సమానంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (హెచ్-143) వేములవాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కు సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. అధ్యక్షులు కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ ఆధ్వర్యంలో కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేములవాడ ప్రెస్ క్లబ్ భవనం ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ప్రభుత్వ నిధులతో నిర్మించబడిన జర్నలిస్టుల అందరి ఆస్తి అని పేర్కొన్నారు. ఈ భవనం ఏ ఒక్క జర్నలిస్టు సంఘానికి మాత్రమే పరిమితం కాకుండా,వేములవాడ ప్రాంతంలోని అన్ని జర్నలిస్టుల వృత్తిపరమైన అవసరాలు, సమావేశాలు,శిక్షణా కార్యక్రమాలు ,సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ కోసం ఏర్పాటు చేయబడిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనాన్ని ఏ ఒక్క సంఘానికే పరిమితం చేయకుండా, గుర్తింపు పొందిన వేములవాడ ప్రాంతంలోని అన్ని జర్నలిస్టు సంఘాల సభ్యులు ఎలాంటి వివక్ష లేకుండా వినియోగించుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ను కోరారు. జర్నలిస్టుల ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, సమానత్వం, వివక్ష రహిత విధానం అమలయ్యేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాలని టీయూడబ్ల్యూజే (హెచ్-143) విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ సభ్యులు జితేందర్, ఉపాధ్యక్షులు సిహెచ్.దేవరాజు, విష్ణు, జబ్బార్, పంపరి నాగరాజు,ఫాహద్, జిల్లా రమేష్, కముటాల విజయ్, చౌటుపల్లి వెంకటేష్, షబ్బీర్, ఇమ్రాన్, అజర్ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోయే వరకు కాళేశ్వరం పాటే పడుతరు

- కళ్ల ముందు నీళ్లు కనబడుతుంటే ఎత్తిపోయం అనడం దుర్మార్గం
- అధికారం ఉందని అహంకారంతో మాట్లాడుతున్నరు
- రేవంత్రెడ్డి ప్రతి పనిలో వాటా కోసమే మంత్రివర్గం పనిచేస్తుంది
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

పెద్దపల్లి ప్రతినిధి జులై 6 ప్రజాజ్యోతి; కాంగ్రెస్ పార్టీ కూలిపోయే వరకు కాళేశ్వరం పాటే పాడుతారని మంథనిమాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే లు దాసరి మనోహర్ రెడ్డి, కోరుకంటి చందర్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ తో పాల్గొని పుట్ట మధూకర్ మాట్లాడుతూ కాళేశ్వరం వద్ద ప్రతిరోజు లక్ష క్యూసెక్కులకు పైగా నీళ్లు వృదాగా సముద్రం పాలు అవుతున్నాయని, వాటిని ఎత్తి రైతాంగానికి అందించి ఆదుకోవాలని ఆదివారం కేటీఆర్ కన్నెపల్లి సందర్శన చేశారని తెలిపారు. కాళేశ్వరం వద్ద నీళ్లు ఉన్నాయని యావత్తు టీవీ చానళ్లు,పత్రికలు మొత్తుకుంటున్నా ఇవాళ కూడా కాళేశ్వరం కూలిపోయింది నీళ్లు ఎక్కడి నుంచి ఇవ్వడని కాంగ్రెస్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రతిపక్షం రైతులకు నీళ్లు అందించాలని కాళేశ్వరంలో నీళ్లు ఉన్నాయని చూపిస్తే ప్రభుత్వం నీళ్లు ఇస్తదేమోనని రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారని , కూలిపోయిన రెండుపిల్లర్లు అలా ఉండగనే నీళ్లు తీయచ్చు అని చూపించినా కాంగ్రెస్ పార్టీకి గింత భయంలేదన్నారు. అధికారం ఉందని అహంకారంతో మాట్లాడుతున్నారని, రైతులను ఆదుకోవాలని, బాగుచేయాలని రాష్ట్రాన్నిగొప్పగా తీర్చిదిద్దాలని ఒక్క శాతం కూడా



ఆలోచన లేదన్నారు. రేవంత్రెడ్డి మంత్రివర్గమంతా సీఎం అడుగులకు మడుగులు ఒత్తుతూ ఆయన చేసే ప్రతి దొంగపనిలో వాటాల కోసం వెంట ఉంటున్నారని ఆరోపించారు. కాళేశ్వరం వద్ద నీళ్లు కళ్లకు కనబడుతుంటే కూడా మేము నీళ్లు ఎత్తిపోయమని అనడం దుర్మార్గమేనని ఆయన అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి కన్నెపల్లి నుంచి పంపుల ద్వారా ఈ ప్రాంతానికి నీళ్లు అందించే పనిచేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కన్నెపల్లి పంపులు వెంటనే ప్రారంభించాలి

-: మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

..ప్రభుత్వం స్పందించకపోతే లక్ష మంది రైతులతో ముట్టడి చేస్తామని హెచ్చరిక



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 6 ప్రజా జ్యోతి;** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కన్నెపల్లి పంప్‌హౌస్‌ను ప్రారంభించి, వృధాగా సముద్రంలో కలుస్తున్న గోదావరి జలాలను రిజర్వాయర్లు, చెరువులకు తరలించాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. సోమవారం పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, రైతులు నీటి కోసం ఎదురుచూస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని కన్నెపల్లి పంప్‌హౌస్ సమీపంలో లక్ష క్యూసెక్కుల మేర నీరు వృధాగా ప్రవహిస్తున్నప్పటికీ పంపులను ప్రారంభించకుండా ప్రభుత్వం సాకులు చెబుతోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కేవలం మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పిల్లర్లు మాత్రమే దెబ్బతిన్నాయని, వాటిని మరమ్మతు చేయవచ్చని చీఫ్ జస్టిస్, సుప్రీంకోర్టు కూడా సూచించాయని తెలిపారు. అయినప్పటికీ రాజకీయ కక్షతోనే ప్రభుత్వం మరమ్మతులు చేపట్టడం లేదని ఆరోపించారు. ప్రాజెక్టును నిర్మించిన నాడు సంస్థ సైతం స్వయంగా మరమ్మతులు చేసేందుకు ముందుకొచ్చినా ప్రభుత్వం స్పందించలేదన్నారు. కాళేశ్వరం అంటే కేవలం మేడిగడ్డ బ్యారేజీ మాత్రమే కాదని, మూడు బ్యారేజీలు, 19 పంప్‌హౌస్‌లు, 21 సబ్‌స్టేషన్లు, 1,531 కిలోమీటర్ల గ్రావిటీ కాలువలు, 203 కిలోమీటర్ల సొరంగాలతో కూడిన భారీ సాగునీటి ప్రాజెక్టు అని వివరించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ముందుచూపుతో రిజర్వాయర్లను నింపి రైతాంగాన్ని ఆదుకుందని గుర్తు చేశారు. రైతుబంధు, బోనస్, యూరియా, విద్యుత్ వంటి బాధ్యతల నుంచి తప్పించుకోవడానికే ప్రభుత్వం సాగునీరు ఇవ్వడం లేదని ఆరోపించారు. రైతు వ్యతిరేక విధానాలతో వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే లక్ష మంది రైతులతో కలిసి కన్నెపల్లి పంప్‌హౌస్‌ను ముట్టడిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. విలేకరుల సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధుకర్, దాసరి మనోహర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, మాజీ జెడ్పీటీసీ గంట రాములు, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రాయితీపై ఎల్ఆర్‌జీ-52 కంది విత్తనాలు

ఇంచార్జ్ మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు




**కోనరావుపేట: జూలై. 6 (ప్రజాజ్యోతి)** రైతులకు రాయితీపై ఎల్ఆర్‌జీ-52 రకం కంది విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల ఇన్‌చార్జి వ్యవసాయ అధికారి దుర్గరాజు, తెలిపారు. జాతీయ ఆహార భద్రత పథకం (ఎన్ఎఫ్ఎస్ఎం) కింద నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీ కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 4 కిలోల ప్యాకెట్ పూర్తి ధర రూ. 520 కాగా, ప్రభుత్వం రూ. 120 రాయితీ అందిస్తున్నందున రైతులు కేవలం రూ. 400 చెల్లించి విత్తనాలను పొందవచ్చని తెలిపారు. రాయితీపై విత్తనాలు పొందాలనుకునే రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)ని సంప్రదించాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యమైన విత్తనాలతో సాగు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని మండల ఇన్‌చార్జి వ్యవసాయ అధికారి దుర్గరాజు కోరారు.

# ఎస్ ఐ ఆర్ లో డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూలై -06 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్ ) కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈఆర్ఓ లు, ఏఈఆర్ఓ లతో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) పురోగతిపై సమీక్ష నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 25వ తేదీ నుంచి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ తుది దశకు చేరుకుందని తెలిపారు. పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లు వివరాలు నమోదు చేసిన తర్వాత తిరిగి తీసుకొని సంబంధిత బిఎల్ఓ యాప్ లో డిజిటలైజేషన్ చేపట్టాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలలో ఓటర్ల వివరాల నమోదుకు వాలంటీర్లను ఉపయోగించుకొని ఓటర్లకు సహాయ పడాలని తెలిపారు. డిజిటలైజేషన్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఈ నెల 20 వ తేదీ నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. డిజిటలైజేషన్ పూర్తయిన తర్వాత పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ చేపట్టాలని, సూచించారు. ఓటర్లు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా తప్పుడు సమాచారం సమర్పిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డిజిటలైజేషన్ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులకు సూపర్వైజర్లు, వాలంటీర్లు సహాయం అందించాలని తెలిపారు. ఆదేశాలకు అనుగుణంగా పూర్తి చేస్తాం భారత ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ఎస్ ఐ ఆర్ లక్ష్యం పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ 99.3 శాతం పూర్తి చేశామని వెల్లడించారు. బీ ఎల్ ఓ లకు ఇప్పటికే శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు. ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తి చేసేందుకు హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయించామని వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖితారెడ్డి, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.




# అనుమతి లేని శ్రీ చైతన్య పాఠశాల తరగతులు సీజ్



**సుల్తానాబాద్ జూలై 6 (ప్రజాజ్యోతి )** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య యూవీ ఎస్ పాఠశాలలో ప్రభుత్వ అనుమతి లేకుండా 8, 9, 10వ తరగతులు నిర్వహిస్తున్నట్లు గుర్తించిన మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య సంబంధిత తరగతి గదులను సీజ్ చేశారు. పాఠశాలకు నర్సరీ నుంచి 7వ తరగతి వరకు మాత్రమే అనుమతి ఉందని, తల్లిదండ్రులు ప్రభుత్వ లేదా ప్రభుత్వ అనుమతి పొందిన పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కాల్వ శ్రీరాంపూర్ మండల ఎంపీడీవో గా. బాధ్యతలు స్వీకరించిన సురేందర్ కుమార్.

మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తో పాటు. పలువురి సన్మానం.



**కాల్వ శ్రీరాంపూర్ జూలై 6 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా. సురేందర్ కుమార్ సోమవారం రోజున. బాధ్యతలు చేపట్టారు. ఈయనను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య. మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. వైస్ చైర్మన్ సబ్బని రాజమలు. ఏఎంసీ చైర్మన్ చదువు రామచంద్ర రెడ్డి .మాజీ సర్పంచ్ మాదాసి సతీష్. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి మునీర్. తదితరులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణను వేగవంతం చేయాలి: కమిషనర్ ప్రఫుల్ దేశాయ్.



కరీంనగర్ కార్పొరేషన్, జులై 6(ప్రజాజ్యోతి ):- ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ల ప్రత్యేక సవరణ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, గడువులోగా పూర్తి చేయాలని నగర పాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన కరీంనగర్ నగరంలోని పలు డివిజన్లలో విస్తృతంగా పర్యటించారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు, సూపర్ వైజర్లు నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను స్వయంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, వాటి స్వీకరణ ప్రక్రియతో పాటు సేకరించిన వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్న విధానాన్ని కమీషనర్ దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం బీఎల్ఓలకు పలు కీలక సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమీషనర్ (ఈ ఆర్ ఓ) ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... ఓటర్ల ప్రత్యేక సవరణ జాబితాను పారదర్శకంగా చేపట్టాలన్నారు. ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పుల ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు మరణించిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించేలా చర్యలు తీస్కోవాలని సూచించారు. ఒకే ఇంటి నంబర్‌పై నమోదైన డూప్లికేట్ ఓట్లను క్షుణ్ణంగా గుర్తించి తొలగించాలని....ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకమైన తుది జాబితాను సిద్ధం చేయాలన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకుడిని ఓటరుగా చేర్పించేర్చాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని...ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి తప్పులు దొర్లకుండా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలన్నారు. . ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పూర్తి చేసేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో కమిషనర్‌తో పాటు సంబంధిత మున్సిపల్ అధికారులు, సూపర్ వైజర్లు, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## భవనంపై నుంచి పడి తాపీ మేస్త్రీ మృతి

**– తండ్రి ఫిర్యాదుతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు**



జమ్మికుంట, జులై 6(ప్రజాజ్యోతి): భవనం పైనుంచి కిందపడిన తాపీ మేస్త్రీ చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన జమ్మికుంట పరిసర ప్రాంతంలో చోటుచే సుకుంది. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మార్కాపురం జిల్లాకు చెందిన వంకాయలపాటి బెంజిమిన్ గడ్డివానిపల్లి గ్రామంలో తాపీ మేస్త్రీగా పనిచేస్తున్నాడు. జులై 5వ తేదీ రాత్రి అతడు తనతో కలిసి పనిచేసే గుంటూరి రాజమోహన్ (తండ్రి: దావీదు)తో కలిసి భవనం పైభాగం లో మద్యం సేవించాడు. అనంతరం భవనం పైనుంచి మూత్రవిసర్జన చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడడంతో తీవ్ర గాయాల య్యాయి. గాయపడిన బెంజి మిన్‌ను జులై 6వ తేదీ తెల్లవారుజామున సుమారు 4 గంటలకు జమ్మి కుంట ప్రభుత్వ సివిల్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తన కుమారుడి మృతిపై అనుమానాలు ఉన్నాయని, ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని మృతుడి తండ్రి వంకాయలపాటి చిన్న మోషె పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## వృద్ధ తల్లిని ఇంటి నుంచి వెళ్లగొట్టిన కుమారుడు.. కేసు నమోదు

**– పోషణ కల్పించాలని పోలీసులను ఆశ్రయించిన వృద్ధురాలు**



**వీణవంక , జూలై 6 (ప్రజాజ్యోతి )** వృద్ధ తల్లిని పోషించకుండా ఇంటి నుంచి వెళ్లగొట్టిన ఘటనపై వీణవంక పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన చెప్పాల లక్ష్మి (84) అనే వృద్ధురాలు తన పెద్ద కుమారుడు, కోడలు, మనవడు వేధిస్తున్నారని ఆరోపిస్తూ పోలీసులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు.

**ంబాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం..**

ఆమె భర్త ఆగయ్య సుమారు 40 సంవత్సరాల క్రితమే అనారోగ్యంతో మృతి చెందాడు. వారికి ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కుమారులకు ఆస్తి పంపకాలు కూడా పూర్తయ్యాయని, చిన్న కుమారుడు రమేష్ దత్తతకు వెళ్లినట్లు తెలిపారు. ప్రస్తుతం తన బాగోగులు చూసుకోవాల్సిన బాధ్యత పెద్ద కుమారుడు చెప్పాల సదానందం, రెండో కుమారుడు శ్రీనివాస్‌పై ఉన్నప్పటికీ, శ్రీనివాస్ మాత్రమే తనను పోషిస్తున్నాడని, సదానందం మాత్రం పట్టించుకోవడం లేదని వృద్ధురాలు ఆరోపించారు.

**ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలు**

ఇటీవల ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయి పెద్ద కుమారుడు ఇంటికి వెళ్లగా, "నీకు ఇక్కడ ఏము ంది" అంటూ దుర్భాష లాడి, సదానందం, అతని భార్య పుష్పలత, మనవడు అనిల్ కుమార్ కలిసి తనను ఇంటి నుంచి బయటకు పంపించారని ఆమె పేర్కొన్నారు. అనంతరం తాను శ్రీనివాస్ ఇంటికి వెళ్లి ఆశ్రయం పొందినట్లు తెలిపారు.

**పోలీసుల స్పందన**

వృద్ధురాలి ఫిర్యాదు మేరకు తల్లిదండ్రుల సంక్షేమ చట్టం (మైంటెనెన్సు అండ్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ యాక్ట్ ) ప్రకారం చెప్పాల సదానందం, పుష్పలత, అనిల్ కుమార్లపై కేసు నమోదు చేసినట్లు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు.

## రైతులకు, విద్యార్థులకు సహకార సంఘాలపై అవగాహన కార్యక్రమం




**చొప్పదండి జూలై 6( ప్రజా జ్యోతి):** జాతీయ సహకార వారోత్సవాల్లో భాగంగా సోమవారం చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో రైతులకు, విద్యార్థులకు సహకార సంఘాల పై అవగాహన కార్యక్రమం సంఘ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి జిల్లా సహకార అధికారి ఎస్. రామానుజాచార్యులు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక రైతు విడిగా చేయలేని పని రైతులందరూ కలిసి సమైక్యంగా చేసుకోవడానికి ఏర్పాటు చేసినవే సహకార సంఘాలు అని విద్యార్థులకు చెప్పారు. చొప్పదండి సహకార సంఘం 4 సార్లు జాతీయస్థాయి జాతీయ స్థాయిలో ఉత్తమ సహకార సంఘంగా అవార్డు పొందడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. సహకార సంఘాలు కేవలం రైతులకు రుణాలు ఇచ్చి వసూలు చేయడమే కాకుండా మల్టీపర్పస్ కోఆపరేటివ్ సొసైటీస్ గా మారడం వల్ల రైతులకు అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయని తెలిపారు. చొప్పదండి సహకార సంఘం రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రధానమంత్రి జనరిక్ కేంద్రం ఏర్పాటు చేసి రైతులకే కాకుండా చొప్పదండి ధర్మారం జూలపల్లి మండల పరిసర ప్రాంతాల ప్రజలకు అతి తక్కువ ధరలకే నాణ్యమైన మందులు అందజేయడం జరుగుతుందని చెప్పారు . సంఘానికి లాభం లేకున్నా కూడా ఇది సమాజ బాధ్యతగా నిర్వహిస్తూ సంఘం ముందుకు వెళుతుందని ఆయన ప్రశంసించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకం అయినటువంటి పీఎం కుసుమ్ ద్వారా వన్ మెగావాట్ సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టి, అందులో ఉత్పత్తి అయిన విద్యుత్ నుంచి చిట్యాలపల్లి సబ్ స్టేషన్ కు సరఫరా చేసి లాభాలను ఆర్జించబోతుందని ఆయన తెలిపారు. కార్యక్రమానంతరం సమావేశంలో పాల్గొన్న పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. సంఘ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి సహకార వారోత్సవాలలో భాగంగా సహకార సంఘం లో బంగారు ఆభరణాలపై అప్పు తీసుకునే రైతులకు ఇదివరకు ఉన్న 12 శాతం వడ్డీని 10. 20 శాతం కు తగ్గించడం జరిగిందని తెలిపారు. అలాగే సంఘం ద్వారా ఇచ్చే ఎరువులు, పురుగుమందుల అప్పులపై కూడా వడ్డీని 12 శాతం నుండి 10.5 శాతానికి తగ్గించినట్టు తెలిపారు. రైతు లు తమ అవసరాలకు సహకార సంఘం లోనే అప్పులు తీసుకొని సకాలంలో చెల్లించి వడ్డీ రాయితీ పొందగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ అడాప్షన్ అధికారి జమున రాణి , పాలకవర్గ సభ్యులు ఆనంద రెడ్డి, లక్ష్మారెడ్డి,మల్లయ్య, నరసయ్య, కొమురయ్య, పద్మ, బాలయ్య సంఘ కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపనకు లక్ష రూపాయలు విరాళం అందజేత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**ధర్మారం,జులై6(ప్రజాజ్యోతి):**మండలంలోని కొత్తూరు గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. బొడ్రాయికి పూజలు నిర్వహించి,బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన కొరకు లక్ష రూపాయలు మంత్రి విరాళం అందించారు. అనంతరం గ్రామంలోని అంబేద్కర్ సంఘ భవనంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,బాబు జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం,సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కొత్త నర్సింహులు, ఏఎంసి చైర్మన్ రూప్ల నాయక్,సర్పంచ్ భూక్యా సరిత ఆంజనేయులు, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,అంబేద్కర్ సంఘం సభ్యులు,అధికారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# భూలక్ష్మి--శ్రీలక్ష్మి సమేత బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం



ధర్మారం,జూలై6(ప్రజాజ్యోతి): మండలంలోని కొత్తూరు గ్రామంలో భూలక్ష్మి,శ్రీలక్ష్మి సమేత బొడ్రాయి (నాభి శిల) ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత వైభవంగా,భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు.గ్రామ దేవతల ఆశీస్సులు గ్రామానికి కలగాలని ఆకాంక్షిస్తూ ఉదయం నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయాయి.మహోత్సవంలో భాగంగా పుణ్యా వచనం,రక్షాబంధనం,గ్రామ ధాన్య అష్టదిగ్బంధనం,అఖండ దీపారాధన వంటి సంప్రదాయ ఆధ్యాత్మిక క్రతువులు పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించబడ్డాయి.గ్రామ శాంతి, సౌభాగ్యం, సుభిక్షం, వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రత్యేకంగా దేవతలను ఆరాధించారు.బొడ్రాయి ప్రతిష్టాపన సందర్భంగా గ్రామాన్ని సంప్రదాయ అలంకరణలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు.వీధులన్నీ తోరణాలు,పసుపు-కుంకుమలతో అలంకరించగా,భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.పూజల అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ, బొడ్రాయి ప్రతిష్టాపన ద్వారా గ్రామానికి రక్షణ కవచం ఏర్పడుతుందని,సమైక్యత, ఐక్యత పెరుగుతాయని పేర్కొన్నార౦.యువత కూడా సంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు.మహోత్సవం ముగింపు సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయగా, గ్రామమంతా భక్తి భావంతో మార్మోగింది.ఈ కార్యక్రమం గ్రామ చరిత్రలో ఒక విశిష్ట ఘట్టంగా నిలిచిందని గ్రామస్థులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య సంగీత ఆంజనేయులు,ఉప సర్పంచ్ సామల నాగభూషణం, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాంపెల్లి పోచయ్య,వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి




కరీంనగర్ టౌన్, జూలై 6 (ప్రజాజ్యోతి ) భారతదేశ స్వతంత్ర సమరయోధుడు, గొప్ప సంఘ సంస్కర్త, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కేంద్రంలో అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, కరీంనగర్ 27వ డివిజన్ కార్పొరేటర్ బోట్ల శ్యామల - తంగేళ్ల కిరణ్ కుమార్ లు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు అనన్యసామాన్యమైనవని కొనియాడారు.అణగారిన వర్గాల అభ్యున్నతికి, దేశంలో సామాజిక సమానత్వం కోసం ఆయన జీవితాంతం కృషి చేశారని గుర్తుచేశారు.స్వతంత్ర సమరయోధుడిగా, కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా ఆయన అందించిన సేవలు రాబోయే తరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా ఉంటాయని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు.

# రోడ్డు అభివృద్ధి నిధుల మంజూరుపై ఆది శ్రీనివాస్‌కు పాలాభిషేకం



భీమారం జూలై 6 ప్రజా జ్యోతి చందుర్తి--మోత్కరావుపేట రహదారి అభివృద్ధి పనులకు రూ.17.06 కోట్లు, తంగ్రియాల్ ఎక్స్ రోడ్--కొడిమ్యాల్ రహదారికి రూ.14.49కోట్లు, వేములవాడ--సిరికొండ రహదారి అభివృద్ధికి రూ.88.45 కోట్ల నిధులు మంజూరు చేయించడంలో కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రహదారుల అభివృద్ధితో చందుర్తి, మోత్కరావుపేటతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని తెలిపారు. విద్యార్థులు, రైతులు, వ్యాపారులు, ఉద్యోగులకు ప్రయాణ సౌలభ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్న ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.రోడ్డు అభివృద్ధి నిధుల మంజూరుకు సహకరించిన రోడ్లు--భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి కూడా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్, ఉపాధ్యక్షుడు తోకల నర్సయ్య, జిల్లా నాయకుడు నీరటి మల్లేశం, సర్పంచులు పుల్లూరి ఉమారాణి, దేవయ్య, దాసరి గణేష్, ఇట్టేడి రాజిరెడ్డి, బొమ్మెన ప్రశాంత్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమ్మడి రవి, సోషల్ మీడియా ఇన్చార్జి భూరం అరుణ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భీమారం మండలంలో పోషణ ఆరోగ్య దినం నిర్వహణ



బీమారం జూలై 6: ప్రజా జ్యోతి మండలంలోని రత్నాలపల్లి, రాజలింగంపేట అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం పోషణ ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు. జగిత్యాల ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీడీపీఓ జయప్రద, సూపర్‌వైజర్లు పాల్గొని తల్లులకు ఆరోగ్య, పోషకాహారంపై అవగాహన కల్పించారు .ర్షాకాలంలో దోమలు, ఈగల వ్యాప్తి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పిల్లలకు సమయానికి టీకాలు వేయించడంతో పాటు తల్లులు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. "కుటుంబ ఆరోగ్యమే దేశ సౌభాగ్యం" అని సీడీపీఓ జయప్రద పేర్కొన్నారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల వయస్సు గల పిల్లలను తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని, అక్కడ అందించే ప్రాథమిక విద్యతో పిల్లల మానసిక, శారీరక, భావోద్వేగ వికాసం మెరుగుపడుతుందని వివరించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి, సర్పంచ్ గాజోజి చారి చేతుల మీదుగా యూనిఫారాలు పంపిణీ చేశారు. బాలామృతం, గుడ్లు, టేక్ హోమ్ రేషన్ (ం.ం=) కూడా అందజేశారు.అనంతరం సీడీపీఓ జయప్రద, సూపర్‌వైజర్లు పసునూరు, మోతుకురావుపేట అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి నిర్వహణను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ గాజోజి చారి, ఉపసర్పంచ్ నేరెళ్ల సంజన, సూపర్‌వైజర్లు షైనీ మాధ్యూ, భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు మమత, వనజ, కవిత, లక్ష్మి, ఆయాలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

# రోడ్ల విస్తరణకు నిధుల మంజూరుపై కాంగ్రెస్ సంబరాలు



కథలాపూర్, జూలై 6(ప్రజాజ్యోతి): కోరుట్ల--వేములవాడ రహదారిని మూడు లైన్లుగా విస్తరించేందుకు రూ. 88.45 కోట్లు, తాండ్రియాల--కొడిమ్యాల రహదారి విస్తరణకు రూ. 14.49 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడంపై కథలాపూర్ మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ నిధులతో రహదారులు విస్తరణ జరిగి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని నాయకులు పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాయితీ నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, కాంగ్రెస్ నాయకులు తోట్ల అంజయ్య, తిరుపతి రెడ్డి, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయం

### – బదిలీపై వెళ్తున్న కార్యదర్శికి ఘన వీడ్కోలు



రాయికల్, జూలై 06 (ప్రజా జ్యోతి) రాయికల్ మండలంలోని వడ్డెర కాలనీ (శివాజీ నగర్) గ్రామం నుంచి బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శి వెల్డి దివ్య జ్యోతికి సోమవారం గ్రామ సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. అదే సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ అమీర్‌కు స్వాగతం పలుకుతూ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ దివ్య జ్యోతి గ్రామ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని, ప్రజలకు అంకితభావంతో సేవలందించారని కొనియాడారు. ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే నూతన కార్యదర్శి మహమ్మద్ అమీర్ గ్రామాభివృద్ధికి పాలకవర్గం, ప్రజలతో సమన్వయంగా పనిచేసి గ్రామ ప్రగతికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్, ఉప సర్పంచ్ బోదాసు రాజేష్, వార్డు సభ్యులు బోదాసు లక్ష్మీ, వెంకటి, సూర మాధురి, మురళి, పల్లపు అశోక్, బోదాసు రాజేశ్వరి, రాజారెడ్డి, పల్లపు వెంకట్, బోదాసు వెంకవ్వ, రాజయ్య, బోదాసు లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ మన్నెగుండ్ల వెంకమ్మ--నర్సయ్య, ప్రధానోపాధ్యాయులు బేతి మోహన్, ఉపాధ్యాయులు నవ్యశ్రీ, కారోబార్ జలంధర్, అంగన్‌వాడీ కార్యకర్త బియ్యని సుజాత, ఆశా వర్కర్ సుమలత, గ్రామ పెద్దలు అల్లెపు గంగాధర్, దేవల్ల నర్సయ్య, వీవోఏ రోజా, మహిళా సంఘాల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 23 వ వార్డులో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుమల గంగాధర్ జయంతి వేడుకలు



(కోరుట్ల, ప్రజా జ్యోతి, జూలై 6) కోరుట్ల పట్టణంలోని 23 వ వార్డులో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుమల గంగాధర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా కాలనీలోని అంజన్న దర్శించుకుని తదనంతరం కేక్ కటింగ్ మరియు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో నాయకులు పుప్పాల ప్రభాకర్, లక్ష్మీనారాయణ, భూమన్న, రవి,రాజు, శ్రీనివాస్,ఆనంద్ , అర్చకులు మనోజ్ మరియు యువకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ల

### రక్తదానంతో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



రాయికల్, జూలై 06 (ప్రజా జ్యోతి) జ గిత్యాల శాస నసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ జన్మ దినాన్ని పురస్కరి ంచుకుని రాయి కల్ మం డలం లింగా పూర్ గ్రామ సర్పంచ్ భర్త, కాంగ్రెస్ నాయకులు సాయి ం రాజ్ స్వచ్ఛందంగా రక్తదానం చేసి తన అభిమానాన్ని చాటుకు న్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సం జయ్ కుమార్ జన్మదిన సందర్భంగా నిర్వహించిన సేవా కార్యక్రమంలో భాగంగా ఆయన రక్తదానం చేశారు. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం లభిస్తుందని, ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమా ర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## మధ్యాహ్న భోజన నిర్వహణలో ఉపాధ్యాయులను బాధ్యులను చేయొద్దు

- ప్రత్యేక నిర్వహణ వ్యవస్థ ఏర్పాటు చేయాలి
- ఉపాధ్యాయులకు కూడా టిఫిన్, భోజన నిర్ణయం ఉపసంహరించుకోవాలి
- ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కి లి ఆర్యుపిపిటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ వినతి

రాయికల్, జూలై 06 (ప్రజా జ్యోతి) ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో లోపాలు లేదా ఫుడ్ పాయిజనింగ్ వంటి ఘటనలు జరిగిన సందర్భాల్లో ఉపాధ్యాయులను బాధ్యులను చేస్తూ చర్యలు తీసుకోవాలనే ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ కోరింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి జిల్లా శాఖ తరఫున జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఎనగందుల రాజేంద్రప్రసాద్, జిల్లా శాఖ గౌరవ అధ్యక్షులు అలకట్టు సత్యనారాయణ లు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇప్పటికే విద్యాబోధనతో పాటు అనేక పరిపాలనా బాధ్యతలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆన్‌లైన్ నివేదికలు, పరీక్షల నిర్వహణ వంటి అనేక విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, ఆహార నాణ్యత, భద్రతకు సంబంధించిన పూర్తి బాధ్యతలను కూడా వారిపైనే మోపడం సమంజసం కాదని తెలిపారు. వారానికి ఒక రోజు లేదా ఒక పూట తరగతులను వదిలి భోజన పర్యవేక్షణ చేయాల్సి వస్తే విద్యాబోధనకు అంతరాయం ఏర్పడి, సిలబస్ పూర్తి చేయడం కష్టమవుతుందని, దీని ప్రభావం విద్యార్థుల అభ్యాస ప్రమాణాలపై పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను ప్రత్యేక ఏజెన్సీలకు అప్పగించాలి. ప్రతి పాఠశాలకు ప్రత్యేక మిడ్-డే మీల్ సూపర్వైజర్ లేదా హాస్టల్ వార్డెన్ తరహా సిబ్బందిని నియం మించాలి. ఉపాధ్యాయులు కేవలం సాధారణ పర్యవేక్షణ మాత్రమే నిర్వహించేలా స్పష్టమైన మార్గ దర్శకాలు జారీ చేయాలి. ఆహార నాణ్యత, పరిశుభ్రత, భద్రతలో లోపాలు జరిగితే స ంబంధిత నిర్వహణ సంస్థ లేదా ఏజెన్సీనే బాధ్యులను చేయాలి. ఈ అంశంపై ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి ఆచరణ సాధ్యమైన నిర్ణ యం తీసుకోవాలి.



రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ (RUPP-TS)
తెలంగాణ, జగిత్యాల జిల్లా శాఖ Estd:2014;
REGD:501/2025; rupptsjgl2016@gmail.com

మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ. 10,000 గౌరవ వేతనం కల్పించాలి. ఒక్కో విద్యార్థికి రూ. 15 చొప్పున నిర్వహణ వ్యయం చెల్లిస్తేనే నాణ్యమైన భోజనం అందించగలమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు కూడా టిఫిన్, భోజనం సంబంధించిన నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరారు. ఉపాధ్యాయులను అదనపు బాధ్యతల నుంచి విముక్తి కల్పించి, విద్యాబోధనపై పూర్తిస్థాయిలో దృష్టి సారించేలా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది.

## జనహృదయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు



రాయికల్, జూలై 06 (ప్రజా జ్యోతి) జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సోమవారం ఘనంగా నిర్వహించారు. టపాసులు పేల్చి, కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేసి డాక్టర్ సంజయ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రావు మాట్లాడుతూ, పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించే ప్రజానాయకుడు డాక్టర్ సంజయ్ కుమార్ అని కొనియాడారు. వైద్యుడిగా ఎందరికో సేవలందించి, ఇటీవల గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఆయన సేవలకు నిదర్శనమని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, విమర్శలకు అభివృద్ధితోనే సమాధానం చెబుతున్న నాయకుడు డాక్టర్ సంజయ్ కుమార్ అని పేర్కొన్నారు. నాయకుడు కోల శ్రీనివాస్ మాట్లాడుతూ, జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ ఏర్పాటుతో పాటు ఆసుపత్రి ఆధునికీకరణ చేపట్టారని, వేలాది మంది పేదలకు సొంతింటి కలను నెరవేర్చారని చెప్పారు. ప్రజల ఆదరణతో రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం ఆయన ప్రజాసేవకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, బాపురపు నర్సయ్య, సర్పంచ్‌లు మల్లేశం, బెజ్జంకి మోహన్, నాయకులు సాయిరాజ్, బానోత్ రమేష్, జక్కుల చంద్రశేఖర్, సురేందర్ నాయక్, ప్రసాద్, సామల్ల వేణు, పుప్పోజి మహేందర్, ముక్కెర ప్రసాద్, అల్లే పురుషోత్తం, అరవింద్, సంతోష్, శ్రీనివాస్, సంగెం రమేష్, రాజేశం, బొద్దుల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

